నమస్తే తెలంగాణ DISTRICT SUPPLEMENT

యాదాద్రి భువనగిరి

మంగళవారం 14 నవంబర్ 2023
TUESDAY, NOVEMBER 14, 2023

YADADRI BHUVANAGIRI

పేజీలు : 12
PAGES


# నేడు హాలియాకు సీఎం కేసీఆర్

## బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభలో ప్రసంగించనున్న ముఖ్యమంత్రి

బహిరంగ సభకు భారీ ఏర్పాట్లు

స్వచ్ఛందంగా తరలివచ్చేందుకు గులాబీ శ్రేణులు, ప్రజలు సన్నద్ధం

ఏర్పాట్లను పరిశీలించిన ఎంపీ బడుగుల, బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే భగత్

5లో..



అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ముఖ్యమంత్రి కేసీఆర్ మంగళవారం హాలియాకు రానున్నారు. హాలియా మున్సిపాలిటీ పరిధిలోని అనుముల గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించే సాగర్ నియోజకవర్గ ప్రజా ఆశ్వీరాద సభలో ప్రసంగించనున్నారు. ఇందుకోసం పార్టీ నాయకులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. సభకు నియోజకవర్గ నలుమూలల నుంచి పెద్ద ఎత్తున జన సమీకరణ చేస్తున్నారు. ముఖ్యమంత్రిని చూసేందుకు, ఆయన ప్రసంగం వినేందుకు పార్టీ శ్రేణులతోపాటు ప్రజలు స్వచ్ఛందంగా తరలి వచ్చేందుకు ఏర్పాట్లు చేసుకున్నారు. సభా వేదిక ఏర్పాట్లను ఎంపీ బడుగుల లింగయ్యాయాదవ్, ఎమ్మెల్యే నోముల భగత్‌కుమార్, ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి, ట్రైకార్ చైర్మన్ ఇస్లావత్ రాంచంద్‌నాయక్, పార్టీ నాయకులు సోమవారం పర్యవేక్షించారు. హెలిప్యాడ్ నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ ఆర్వీ కర్ణన్, ఎస్పీ అపూర్వరావు పరిశీలించారు.

*– హాలియా, నవంబర్ 13*

# బీఆర్ఎస్‌లో చేరికల జోరు



హైదరాబాద్‌లో మంత్రి కేటీఆర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన బీజేపీ రాష్ట్ర కార్యనిర్వాహక సభ్యుడు సూదగాని హరిశంకర్‌గౌడ్, చిత్రంలో డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి

- గులాబీ గూటికి కాంగ్రెస్, బీజేపీ సీనియర్ నేతలు
- మంత్రి కేటీఆర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ నేత పాల్వాయి స్రవంతి, బీజేపీ రాష్ట్ర కార్యనిర్వాహక సభ్యుడు హరిశంకర్‌గౌడ్
- మరికొంత మంది స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు కూడా..

2,10లో..

# కాంగ్రెస్‌ను నమ్మితే చీకట్లే..

వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమే..

తండాలను గ్రామపంచాయతీలు చేసిన ఘనత సీఎం కేసీఆర్‌దే

అభివృద్ధి చూసి మరోమారు ఆశీర్వదించండి

బీఆర్ఎస్ ఆలేరు అభ్యర్థి, ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి

2లో..

'ఈ ఎన్నికల్లో గెలిచేది.. నిలిచేది బీఆర్ఎస్ ప్రభుత్వమే. సీఎం కేసీఆర్ అందిస్తున్న సంక్షేమ పథకాలు అందని గడప లేదు. బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం. కాంగ్రెస్, బీజేపీకి ఓటు వేస్తే మళ్లీ పాత కష్టాలే. ఆ పార్టీలను నమ్మితే భవిష్యత్ చీకటిమయం అవుతుంది.' అని బీఆర్ఎస్ ఆలేరు అభ్యర్థి ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి అన్నారు. ఆదివారం మోటకొండూరు మండలంలో, సోమవారం బొమ్మలరామారం మండలంలోని పలు గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పొరపాటున కాంగ్రెస్ గెలిస్తే భవిష్యత్ అంధకారం అవుతుందని హెచ్చరించారు. అభివృద్ధి చేసే బీఆర్ఎస్ పార్టీని గెలిపించాలని కోరారు.

*– మోటకొండూర్/ బొమ్మలరామారం, నవంబర్ 13*



బొమ్మలరామారం మండలం లక్ష్మతండాలో గిరిజన మహిళను ఆప్యాయంగా పలకరించి ఓటు అభ్యర్థిస్తున్న ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి

# కాంగ్రెస్ కల్లబొల్లి మాటలకు మోసపోవద్దు

3లో..



వలిగొండ మండలం అరూరులో ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి

24 గంటల కరెంట్ ఇచ్చే ప్రభుత్వం కావాల్నా..

3 గంటల కాంగ్రెస్ కావాల్నా?

ఆలోచించి ఓటెయ్యాలి

సబ్బండ వర్గాల బంగారు భవిష్యత్ కోసం బీఆర్ఎస్ పార్టీని ఆశీర్వదించాలి

ఎన్నికల ప్రచారంలో బీఆర్ఎస్ భువనగిరి అభ్యర్థి, ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి

కాంగ్రెస్ పార్టీ నాయకుల కల్లబొల్లి మాటలకు మోసపోవద్దు. ఇప్పుడు మోసపోతే ఐదేండ్లు గోస పడుతాం. 24గంటల ఉచిత విద్యుత్ ఇచ్చే బీఆర్ఎస్ ప్రభుత్వం కావాలా.. మూడు గంటలు చాలనే కాంగ్రెస్ కావాలా? ఆలోచించి ఓటెయ్యాలి.' అని బీఆర్ఎస్ భువనగిరి అభ్యర్థి, ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి కోరారు. వలిగొండ మండలంలోని పలు గ్రామాల్లో ఆది, సోమవారం రోడ్ షో, ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సబ్బండ వర్గాల బంగారు భవిష్యత్ కోసం బీఆర్ఎస్ పార్టీకి ఓటెయ్యాలని కోరారు.

*– వలిగొండ, నవంబర్ 13*

# సీఎం కేసీఆర్‌తోనే దళిత జాతి అభ్యున్నతి

## బీఆర్ఎస్‌కు టీఎమ్మార్పీఎస్ మద్దతు



ఆలేరులో విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న టీఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు వంగపల్లి శ్రీనివాస్

పూలే, అంబేద్కర్ ఆశయాలకు ముఖ్యమంత్రి కేసీఆర్ ఆచరణ రూపం

బీజేపీ పాలనలో దేశంలో దళితులపై పెరిగిన దాడులు

మాదిగ బిడ్డలను పొట్టన బెట్టుకున్న కాంగ్రెస్

ఒక్క ఓటూ చీలకుండా కారుకు ఓటేసి దళిత వ్యతిరేక పార్టీలకు బుద్ధి చెప్తాం

బీఆర్ఎస్ అభ్యర్థి గొంగిడి సునీతను భారీ మెజారిటీతో గెలిపిస్తాం

టీఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు వంగపల్లి

12లో..

# 73 నామినేషన్ల తిరస్కరణ

ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా నామినేషన్ల పరిశీలన పూర్తి

బరిలో మొత్తం 355 మంది అభ్యర్థులు

5